# తీర్మానం

కడప జిల్లా ఫాతిమా వైద్య కళాశాల 2015–16 బ్యాచ్ విద్యార్థులు పడుతున్న మనోవ్యధను రాష్ట్ర శాసనసభ అర్థం చేసుకుంది. ఇది సుమారు 100 మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య. విద్యార్థులకు న్యాయం జరగడానికి, సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం 'మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా'తోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ అనేక పర్యాయాలు సంప్రదింపులు జరిపింది. విద్యార్థుల సమస్యను పరిష్కరించడానికి ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ, చర్యలను శాసనసభ గుర్తించింది.

ఈ అంశంపై ఇదివరలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదు. అందువల్ల విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం స్వయంగా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని విజ్ఞప్తి చేస్తూ శాసనసభ తీర్మానిస్తున్నది.